
GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID: sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
# క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 12-3-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# కాంగ్రెస్ హామీలు ఎక్కడ?

- అంబులెన్సుల తొలగింపు ఎందుకు?
- మహిళా సంక్షేమ పథకాలపై నిర్లక్ష్యం
- ముసీ అభివృద్ధి పేరుతో ఇళ్ల కూల్చివేత
- ఖమ్మంలో 900 ఇళ్ల కూల్చివేతపై విమర్శలు
- అభివృద్ధి కాదుభూముల అమ్మకమే లక్ష్యం
- డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సమస్యలపై స్పందన లేదు
- బీఆర్ఎస్ కాలంలో మహిళలకు ప్రాధాన్యం
- మహిళలు చదువుకుని ఎదగాలి
- సమాజంలో మహిళలకు సమాన హక్కులు
- ప్రజల సమస్యలపై ప్రభుత్వం మౌనం
- మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 11:**

పటాన్‌చెరు నియోజకవర్గం తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని కే.సి.ఆర్ నగర్ ఫేజ్2లో బుధవారం నిర్వహించిన ఇఫ్తార్ విందు మరియు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి ఆయనతో కలిసి పాల్గొన్నారు.



2లో



# డిసెంబర్ 9న ముఖ్యమంత్రి చేతుల మీదుగా గృహ ప్రవేశాలు జరుపుకోవాలి

- డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి, తుమ్మల
- దళారులకు చెక్ పెడుతూ అర్హులకు అండగా నిలిచిన ప్రభుత్వం
- వెలుగుమట్ల భూ నిర్వాసితుల్లో అర్హులకు ఇళ్ల పట్టాలు, ఇందిరమ్మ ఇండ్లు
- 311 మందికి భూదాన్ భూమిలో భూమి పట్టాతో పాటు ఇందిరమ్మ ఇండ్లు
- 101 మంది అర్హులకు వారి సొంతూర్లలో ఇందిరమ్మ ఇండ్లు
- యుద్ధ ప్రాతిపదికన మౌలిక వసతుల కల్పన పనులు
- దళారుల నుంచి బాధితులకు డబ్బు వసూలు చేసి అందిస్తాం
- వెలుగుమట్ల భూ నిర్వాసితుల్లో అర్హులకు పట్టాలు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేసిన డిప్యూటీ సీఎం, మంత్రులు

2లో



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో)**

డిసెంబర్ 9 న సోనియాగాంధీ పుట్టిన రోజు సందర్భంగా వెలుగుమట్ల భూదాన్ భూముల లబ్ధిదారులు సామూహిక గృహప్రవేశం జరుపుకోవాలని, ఆ దిశగా ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన అవసరమైన చర్యలు చేపడుతుందని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులు తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి

# డిసెంబర్ 9న ముఖ్యమంత్రి చేతుల మీదుగా గృహ ప్రవేశాలు జరుపుకోవాలి

వర్యులు తుమ్మల నాగేశ్వరరావులు వెలుగుమట్ల భూ నిర్వాసితుల్లో అర్హులకు పట్టాలు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత ఇండ్లు ఉండాలని నిర్ణయం తీసుకుని తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. హౌసింగ్ శాఖ ద్వారా 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను 22 వేల 500 కోట్లతో మంజూరు చేశామన్నారు. ప్రతి వారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం బిల్లులు విడుదల చేస్తుందని తెలిపారు. పేదలకు న్యాయం జరగాలనే ఉద్దేశ్యంతో పనిచేస్తున్న ప్రభుత్వంపై కొంత మంది కావాలని బురద చల్లుతున్నారని తెలిపారు. పేదల నిస్సహాయత ఆసరాగా తీసుకొని సమాంతరమైన వ్యవస్థ ఏర్పాటు చేసి త్రాగునీరు, బడి, విద్యుత్ సదుపాయం వంటి సౌకర్యాలు లేకుండా పేదలు భయం లోనే బ్రతికేలా విష వలయం పన్నారని డిప్యూటీ సీఎం అన్నారు. పేదలు ఆత్మగౌరవంతో జీవించాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం నేడు పట్టాలు అందిస్తుందని అన్నారు. పేదల కోసం పనిచేస్తున్న ప్రభుత్వంపై కొంతమంది కావాలని దురుద్దేశంతో సామాజిక మాధ్యమాలలో విష ప్రచారం చేస్తున్నారని, ఎవరు ఏం ప్రచారం చేసిన పేదలకు న్యాయం జరగాలనీ అంతిమ లక్ష్యాన్ని సాధించే దిశగా తాము పని చేస్తున్నట్లు తెలిపారు. రాజకీయ దురుద్దేశాలు, ప్రభుత్వాన్ని విమర్శించారు అనే పట్టింపులు లేకుండా అర్హులైన 412 మంది నిరుపేద కుటుంబా లకు



ఒకేసారి ఇందిరమ్మ ఇండ్లను నేడు మంజూరు చేస్తున్నామని తెలిపారు. పేదలను అనేకమంది అనేకసార్లు వచ్చి బెదిరించే వారని, భయాందోళనల మధ్య గతంలో వారు గడిపారని, ఆ పరిస్థితికి నేడు ప్రజా ప్రభుత్వం స్వస్తి పలికిందని తెలిపారు. ప్రభుత్వం అందించిన పట్టాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం భూమి పూజ కార్యక్రమం గురువారం జరుపుకోవాలని ఆయన సూచించారు. డిసెంబర్ 9 న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఇతర మౌళిక వసతులు పూర్తి చేసి ముఖ్యమంత్రి చేతుల మీదుగా గృహ ప్రవేశ కార్యక్రమం నిర్వహించు కోవాలన్నారు. తమ ప్రభుత్వానికి ఉన్న కమిట్మెంట్ ను పది సంవత్సరాల పాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట మోసం చేసిన ప్రతిపక్షాలు ప్రశ్నించడం హాస్యాస్పదమని, ప్రభుత్వాన్ని ప్రశ్నించే అర్హత తమకు ఉందా అని ఆత్మవిమర్శ చేసుకోవాలని డిప్యూటీ సీఎం హితవు పలికారు. పేదల నిస్సహాయతను ఆసరాగా చేసుకుని డబ్బులు వసూలు చేసిన ప్రతి ఒక్కరికి కఠిన శిక్ష పడేలా చూస్తామని, ప్రతి ఒక్క రూపాయి నిందితుల నుంచి వసూలు చేసి బాధితులకు పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రపంచ స్థాయి పోటీలకు సన్నద్ధమయ్యే విధంగా మన విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకులాలను నిర్మిస్తుందని తెలిపారు. వెలుగు మట్ల భూదాన్ భూములలో పేదలకు పంచగా మిగిలిన భూమిలో తెలంగాణ పబ్లిక్ స్కూల్, స్కూల్స్ పక్క భవనాలకు ఆ స్థలం ఉపయోగిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. వెలుగుమట్ల లబ్ధిదారులు నేటి నుంచి నిర్భయంగా ఉండాలని, మోడల్ కాలనీగా తయారు చేసి అందించే బాధ్యత తాము తీసుకుంటామని తెలిపారు. రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ మార్చి 1, 2026 నాడు ఇచ్చిన మాట ప్రకారం నిరుపేదలైన లబ్దిదారులకు సీఎం, కేబినెట్ సహచరుల సహకారంతో 311 మంది ఇంటి స్థలం లేని వారికి ఇండ్ల పట్టాలు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రం, సొంత ఊరిలో స్థలం ఉన్న మరో 101 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను ఎటువంటి భేషజాలు లేకుండా ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. ఫిబ్రవరి 24న వెలుగుమట్ల ఇండ్ల కూల్చివేతలు జరిగిన తర్వాత ప్రధాన ప్రతిపక్ష నాయకులు వచ్చి మొసలి కన్నీరు కార్చారని మంత్రి ఎద్దేవా చేశారు. 2023 జూలై నెలలో ఎన్నికల కంటే ముందు వెలుగు మట్ల ప్రాంతంలో కూల్చివేతలకు గత ప్రభుత్వం పాల్పడింది వాస్తవం కాదా, 9 సంవత్సరాలుగా పేదలు ఎటువంటి వసతులు లేకుండా నివసిస్తుంటే చూస్తూ ఊరుకున్నారు తప్ప ఎటువంటి పట్టాలు పంపిణీ చేయలేదని తెలిపారు. పది సంవత్సరాలు రాష్ట్రాన్ని పరిపాలించే సమయంలో పేదలకు పట్టాలు ఇవ్వాలనే బుద్ధి జ్ఞానం ఎందుకు రాలేదని మంత్రి విమర్శించారు. గత పాలకులకు విశాల హృదయం లేదని, తమ ప్రభుత్వం ప్రజల కష్టాలను చూసి చలించి నేడు పట్టాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం గురించి మాట్లాడే నైతిక హక్కు ప్రతిపక్షానికి లేదని స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ హామీలు ఎక్కడ?

ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోల్ల శ్రీనివాస్, నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందు నాయకులు కే.సి.ఆర్ నగర్ ప్రాంతంలో సోమిరెడ్డి ఏర్పాటు చేసిన నూతన టెంట్ హౌస్ మరియు వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో అనేక సమస్యలు ఉన్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన అంబులెన్సులను ప్రస్తుతం తొలగించిందని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు, షీ టీమ్స్, మహిళల కోసం గురుకుల పాఠశాలలు, కళ్యాణ లక్ష్మి పథకం, కేసీఆర్ కిట్ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం వాటిని కొనసాగించడం లేదని విమర్శించారు. మహిళలు చదువుకుని స్వయం సమృద్ధిగా ఎదగాలని, సమాజంలో వారికి సమాన ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మూసీ నది అభివృద్ధి పేరుతో ఇళ్లను కూల్చివేస్తోందని, ఖమ్మంలో సుమారు 900 ఇళ్లను కూల్చివేశారని అన్నారు. అభివృద్ధి పేరుతో ఇళ్లను కూల్చి ఒకే ఇంటిని నిర్మించడం జరుగుతోందని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వానికి అభివృద్ధి కన్నా భూములను అమ్మడంపైనే ఎక్కువ ఆసక్తి ఉందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, పటాన్‌చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట ఆంజయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జిన్నారం వెంకటేష్ గౌడ్, జిన్నారం మాజీ జెడ్పీటీసీ బాల్ రెడ్డి, పటాన్‌చెరు మాజీ జెడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్, తెల్లాపూర్ బీఆర్ఎస్ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ బూచి రెడ్డి, వైస్ ఛైర్మన్ మధు, మాజీ కౌన్సిలర్లు కంజర్ల శ్రీశైలం, బాబ్జీ, ఉమేష్, నాగరాజు, సాగర్, శ్రీపాల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కుమార్ గౌడ్, చంద్రశేఖర్ రెడ్డి, మాద్రి పృథ్వీరాజ్, రాజ్ కుమార్, పరమేష్ యాదవ్, చిన్న, మాణిక్ యాదవ్, పాటి సత్యనారాయణ, దేవేంద్ర చారి, జగన్నాథ్ రెడ్డి, కేఎస్ఆర్ నగర్ ఇన్‌చార్జ్లు రషీద్, కోటేష్, ఆంజనేయులు, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి శీఘ్ర పౌర సంస్కరణల పాలన భేష్..

### డి పి శ్రీనివాస్ రావు అంబేద్కర్ సేన తెలంగాణ కన్వీనర్..



**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** పౌర సంస్కరణల ద్వారా హైదరాబాద్ పట్టణ ప్రకృతి దృశ్యాన్ని విప్లవాత్మకంగా మార్చిన ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి డైనమిక్ పాలనకు తెలంగాణ నేడు హృదయపూర్వకంగా ప్రశంసలు అందుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దార్శనిక నాయకత్వం తెలంగాణను సర్వతో ముఖాభివృద్ధి దిశగా పనిచేస్తుంది, అయినప్పటికీ విపరీతంగా వ్యాపించిన రోడ్‌సైడ్ పార్కింగ్ మన రోడ్లను ఇరుకున పెట్టింది. ప్రమాదాలతో ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. అక్రమ పార్కింగ్‌ను నిర్మూలించడానికి, భారీ ఆదాయాన్ని సంపాదించడానికి, వేలాది మంది నిరుద్యోగ యువతను శిక్షణ పొందిన అటెండర్లుగా నియమించడానికి సమర్థవంతమైన చెల్లింపు రోడ్‌సైడ్ పార్కింగ్‌ను వెంటనే ప్రారంభించాలని డిపి శ్రీనివాస్ రావు కోరుతున్నారు అని కన్వీనర్ నొక్కి చెప్పారు. డిజిటల్ కియోస్కులు, సిసిటివి , మొబైల్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌తో కూడిన ఈ పరివర్తన దశ – ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తుంది, ఫుట్‌పాత్‌లను తిరిగి పొందుతుంది. సిఎం రేవంత్ రెడ్డి యొక్క పీపుల్-ఫస్ట్ మోడల్‌ను జాతీయ ప్రమాణంగా పెంచుతుంది. డిపి శ్రీనివాస్ రావు నేతృత్వంలోని అంబేద్కర్ సేన పూర్తి మద్దతును ఇస్తుందని ప్రతిజ్ఞ చేస్తుంది. 30 రోజుల్లో అమలు చేయాలని డిమాండ్ చేస్తుంది. డిపి శ్రీనివాస్ రావు, కన్వీనర్, అంబేద్కర్ సేన, తెలంగాణ పూర్తి మద్దతు ఇస్తానని హామీ ఇస్తున్నారు మరియు 30 రోజుల్లోపు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి

- కుట్టు శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేత
- మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్

**చౌటుప్పల్,మర్చి11,క్రైమ్ మిర్రర్ :** మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని పుర చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ అన్నారు. శ్రీ స్వామి రామానంద తీర్థ రూరల్ ఇన్స్టిట్యూట్ సహకారంతో, లయన్స్ క్లబ్ ఆఫ్ సేవ చౌటుప్పల్ ఆధ్వర్యంలో మహిళలకు స్వయం ఉపాధి కల్పనపై స్థానిక చౌటుప్పల్ కాంప్లెక్స్ లో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం 3నెలలు నిర్వహించారు. పురపాలక కేంద్రంలోని వలిగొండ రోడ్డులో గల లయన్స్ క్లబ్ భవనంలో లైన్స్ క్లబ్ ఆఫ్ సేవ అధ్యక్షుడు తిరందాసు జగన్నాథం అధ్యక్షతన ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందిన 60 మంది మహిళలకు శ్రీ రామానంద తీర్థ డైరెక్టర్ ఎన్ విహారి కృష్ణ,పుర చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా రామానంద తీర్థ డైరెక్టర్ హరికృష్ణ మాట్లాడుతూ.. ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందిన మహిళలకు అందజేసిన ప్రశంస పత్రాలు బ్యాంకులలో రుణ సదుపాయం కోసం సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పుర చైర్మన్ మోగదాల పావని



మాట్లాడుతూ.. మహిళలకు స్వయం ఉపాధి కల్పన కోసం ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. అన్ని రంగాలలో మహిళలు ముందుకెళ్లాలని కోరారు. రాబోయే రోజుల్లో మరింత మంది మహిళలకు శిక్షణ ఇచ్చి ఉపాధి చూపించాలని క్లబ్ ప్రతినిధులను కోరారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్పర్సన్ పోలోజు శ్రీనివాస్ చారి, ట్రస్ట్ సెక్రెటరీ మోగుదాల రమేష్, సేవా సెక్రెటరీ అతహర్ పాష, ట్రెజరర్ సిలివేరు మంగయ్య, సభ్యులు ఉప్పు ఆంజనేయులు నాంపల్లి రమేష్, కొసనం రామ్ రెడ్డి బత్తిని రఘు తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్‌పై అవగాహన సదస్సు

**మందమర్రి మార్చి 11 (క్రైమ్ మిర్రర్):** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు నూతన లేబర్ కోడ్స్‌పై అధికారులకు, కాంట్రాక్టర్లకు అవగాహన కల్పించేందుకు బుధవారం మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి భారత ప్రభుత్వ కార్మిక, ఉపాధి శాఖ డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ (సెంట్రల్) బిశ్వ భూషణ్ ప్రుస్టి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముందుగా మందమర్రి ఏరియా ఇన్‌చార్జ్ జీఎం (కేకేఓసీ ప్రాజెక్టు ఆఫీసర్) మల్లయ్య, ఎస్ఓ టు జీఎం జి.ఎల్. ప్రసాద్, డీజీఎం (పర్సనల్) అశోక్ తదితరులు ముఖ్య అతిథిని పుష్పగుచ్ఛాలతో స్వాగతించి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ లేబర్ కమిషనర్ (సెంట్రల్) మంచిర్యాల, రామగుండం ఎం.డి.యూసఫ్ చౌటుపల్లి హాజరయ్యారు.ఈ సందర్భంగా బిశ్వ భూషణ్ ప్రుస్టి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గతంలో అమల్లో ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్‌ను తీసుకువచ్చిందని తెలిపారు. కార్మికుల సంక్షేమం, హక్కుల రక్షణ, భద్రత, పారదర్శక వేతన వ్యవస్థ కోసం ఈ కోడ్స్ రూపొందించబడ్డాయని పేర్కొన్నారు.కొత్త చట్టాలను క్షేత్రస్థాయిలో



సరిగ్గా అర్థం చేసుకుని అమలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతి, సివిల్ ఎస్ఈ శ్రీధర్, డివై పీఎం ఎం.డి.ఆసిఫ్, సీనియర్ పీఓ వంశీతో పాటు వివిధ గనుల సంక్షేమ అధికారులు, విభాగాధిపతులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# చేతన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్స్ పెన్నులు పంపిణీ

**ఖమ్మం ( క్రైమ్ మిర్రర్ బ్యూరో)ద:** చేతన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆరెగుడెం నందు పదవ తరగతి పరీక్షలు రాయబోయే విద్యార్థులకు ప్యాడ్స్ పెన్సి ల్ స్కేల్స్ పౌచెస్ ల పంపిణీ జరిగింది ఈ కార్యక్రమానికి నేలకొండపల్లి మండల



విద్యాశాఖ అధికారి బి చలపతిరావు ముఖ్యఅతిథిగా హాజరవడం జరిగింది ఫౌండేషన్ సభ్యులు రాములు మాట్లాడుతూ నేను కూడా మీలాగానే ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని ప్రస్తుతం నేను కెనడాలో ఉంటూ నా స్థాయికి తగిన విధంగా పేద పిల్లలకు సాయం చేయాలని ఉద్దేశంతో వివిధ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు నా వంతు సహాయం చేస్తున్నాను మండల విద్యాశాఖ అధికారి చలపతిరావు మాట్లాడుతూ ఇటువంటి సహకారం చేస్తూ పేద పిల్లలను ప్రోత్సహిస్తూ వారికి సాయం సహకారాలు చేస్తున్నందుకు ఫౌండేషన్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మరియు జీవశాస్త్ర ఉపాధ్యాయులు ఎనుముల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మా విద్యార్థులకు ఎటువంటి సహకారం గత మూడు సంవత్సరాల నుంచి నిర్వహిస్తూ దానికి కొనసాగింపుగా ఏ సంవత్సరం కూడా ప్యాడ్స్ పెన్సిల్ స్కేల్స్ ఎరేజర్స్ షార్ప్ నర్సు పౌచ్ ల పంపిణీ చేస్తున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోచేతులు ఫౌండేషన్ సభ్యులు సీతారాములు సురేష్ బాబు మరియు ఇతర ఫౌండేషన్ సభ్యులు , పాఠశాల ఇంగ్లీష్ ఉపాధ్యాయులు వెంకన్న కూడా పిల్లలకు పెన్నులు పెన్సిళ్లు షార్ప్నర్లు బహుకరించడం జరిగినది ఈ కార్యక్రమంలో గణిత శాస్త్రఉపాధ్యాయులు బసవేశ్వర రావు భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు రుక్మిణి సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు నాగుల మీద తెలుగు ఉపాధ్యాయురాలు శైలజ హిందీ ఉపాధ్యాయురాలు తారా బేగం పాల్గొన్నారు



# మున్సిపల్ చైర్ పర్సన్ ను సన్మానించిన ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్

**చౌటుప్పల్,మార్చి 11, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మండల ఫోటో,వీడియో గ్రాఫర్స్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపల్ చైర్స్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ ను బుధవారం శాలువతో ఘనంగా సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉడుగు రమేష్ గౌడ్,జిల్లా సహాయ కార్యదర్శి గంగాపురం కాటంరాజు గౌడ్, చౌటుప్పల్ మండల అధ్యక్షులు తోర్పునూరి సాయిలు గౌడ్, ప్రధాన కార్యదర్శి సుక్క స్వామి, సహాయ కార్యదర్శి రోషణ గారి రాఘవేంద్ర గౌడ్, చింతల గణేష్, భారత మధు, బొడిగె ప్రభాకర్ గౌడ్,కత్తుల రవి, కందగట్ల కృష్ణ, మెట్టు రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటుదాం... పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

- మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్

**చౌటుప్పల్,మార్చి 11, క్రైమ్ మిర్రర్ :** మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని చౌటుప్పల్ మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్ అన్నారు.99 రోజుల ప్రజా పాలన బిప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అమృత్ మిత్ర పథకం కింద " ఉమెన్స్ ఫర్ ట్రీ" కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్పర్సన్ మోగదాల పావని ఆదేశాల మేరకు మున్సిపల్ కార్యాలయ ప్రక్కన ఖాళీ స్థలంలో బుధవారం వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, ఆధ్వర్యంలో స్థానిక కౌన్సిలర్లు మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వైస్ చైర్మన్ కుమార్ మాట్లాడుతూ.. పచ్చని మొక్కలు నాటడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకొని, భావితరాలకు స్వచ్ఛమైన ప్రాణవాయువు అందించడం మనందరి బాధ్యత అని తెలిపారు. పర్యావరణ సమతుల్యతను కాపాడడానికి ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. "మొక్కలు నాటుదాం- పర్యావరణాన్ని కాపాడుకుందాం" మన ఇళ్ళ ముందున్న ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటి వాటిని సంరక్షించడం మన సామాజిక బాధ్యతగా భావించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో 20 వార్డు కౌన్సిలర్ హన్ను మహమ్మద్, 17 వ వార్డు కౌన్సిలర్ చింతల ఉమామహేశ్వరి,19వ వార్డ్ కౌన్సిలర్ పిల్లలమర్రి మధుసూదన్, నాయకులు ఉడుగు రమేష్, చింతల సాయిలు, కొమ్ము లక్ష్మయ్య, మున్సిపల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రఘుపతి, దీప, హనుమాన్ ప్రసాద్ సానిటరీ ఇన్స్పెక్టర్, మెప్మా టిఎంసి కవిత, పర్యావరణ ఇంజనీర్ రేణు కుమార్, జవాన్లు నరసింహ ,అంజయ్య మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.






## విద్య, ఉపాధి లేని యువతపై ఎన్ఎస్ఎస్ సర్వే

**కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల శీతాకాల శిబిరం కొనసాగింపు**

**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, మార్చి 11:** మిర్యాలగూడ ప్రభుత్వ కేఎన్ఎం డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్1, 2 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శీతాకాల ప్రత్యేక శిబిరం ఐదో రోజు బుధవారం మిర్యాలగూడ మండలం గూడూరు, కిష్టాపురం గ్రామాల్లో విద్య, ఉపాధి లేని యువతపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో అధికారిక విద్యకు దూరంగా ఉన్న యువతతో పాటు సాధారణ ఉపాధిలో లేని యువత వివరాలను ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సేకరించారు. వారి విద్యా పరిస్థితులు, ఉపాధి అవకాశాలు, ఎదుర్కొంటున్న సమస్యలపై వివరాలు నమోదు చేశారు. యువతను తిరిగి విద్య, ఉపాధి వైపు మళ్లించేందుకు ఈ సర్వే ఉపయోగపడుతుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ భీమార్జున్ రెడ్డి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ నాగరాజు, డాక్టర్ శివకృష్ణ, డాక్టర్ నరేష్, నాగరేఖారాణి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఎస్. శ్రీనివాసరావు, డాక్టర్ ఆర్. స్వప్నతో పాటు కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

**చౌటుప్పల్, మార్చి 11, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ పట్టణ కేంద్రం బీసీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఘనంగా స్వపరి పాలన దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి పలువురిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తోటి విద్యార్థులకు పాఠాలు చెప్పడంతో పాటు, ఎమ్మెల్యే, కలెక్టర్,డీఈఓ, ఎంఈఓ,టీచర్స్ లుగా రావడం పలువురిని ఆకట్టుకుంది. విద్యార్థులు ఉపాధ్యాయులుగా పాఠాలు చెప్పి అబ్బురపరిచారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా ఎంఈఓ గురువారావు హాజరై మాట్లాడుతూ... స్వయంపాలన దినోత్సవ కార్యక్రమంతో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని అభిప్రాయపడ్డారు. చదువుల్లో రాణించాలని సూచించారు. అనంతరం వారి చేతుల మీదుగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఎమ్మెల్యేగా ఎస్కే సాజిద్, కలెక్టర్ గా ఎండి జైనుల్, డీఈఓ గా పి హర్ష, ఎమ్మార్వో గా ఎండి మౌసమ్, ఎండిఓ గా బి ఉదయ్, ఎంఈఓ గా వి అఖిల్, కాంప్లెక్స్ హెచ్ఎం గా కే తరుణ్ తేజ, హెచ్ఎంగా వి బిట్టు, పాఠశాల చైర్మన్గా బి కౌశిక్ లు వారి వారి పాత్రలను చక్కగా పోషించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఈ గురువారావు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కే. శివకుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే పద్మమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు కే హర్షవర్ధన్ రెడ్డి, ఎల్ ప్రభావతి,పి అన్నపూర్ణ, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# భూదాన్ భూములను పేదలకు పంచాలి తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు గోపగాని శంకర్రావు

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి:** పేద ప్రజలకు నివాస హక్కు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని, భూదాన్ భూములను నిజంగా అర్హులైన పేదలకు కేటాయించాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలోని వెలుగు మట్ల ప్రాంతంలో భూదాన్ భూములపై పేదలు నిర్మించుకున్న ఇళ్లను కూల్చివేయడం అన్యాయమని ఆయన తీవ్రంగా విమర్శించారు. నేలకొండపల్లి భక్త రామదాసు ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, భూదాన్ భూములుగా ఉన్న 62 ఎకరాల భూమి ప్రభుత్వానికి నేరుగా సంబంధం లేదని చట్టాలు, కోర్టులు పేర్కొన్నప్పటికీ పేదల ఇళ్లను కూల్చడం అర్థం కాని చర్యగా ఉందని అన్నారు. పేద ప్రజలు ఎన్నో కష్టాలు పడుతూ తమకు ఉన్న స్వల్ప వనరులతో ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్న సమయంలో వాటిని కూల్చివేయడం మానవత్వానికి విరుద్ధమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి పేద కుటుంబానికి కనీసం 100 గజాల స్థలం ఇవ్వాలని ముఖ్యమంత్రి మరియు జిల్లా కలెక్టర్లకు ఇప్పటికే వినతిపత్రం అందజేశామని తెలిపారు. ప్రస్తుతం 70 గజాల భూమి ఇవ్వడం సరిపోదని, ఆ స్థలంలో కుటుంబానికి అవసరమైన విధంగా ఇల్లు నిర్మించుకోవడం చాలా కష్టమని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా వెలుగు మట్లలో ఉన్న 62 ఎకరాల భూదాన్ భూమిని పేద ప్రజలకు కేటాయించాలని, ఈ విషయంలో ప్రభుత్వ జోక్యం లేకుండా సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉందని శంకర్రావు అన్నారు. హైదరాబాద్‌లో అమలవుతున్న హైడ్రా విధానం మాదిరిగానే ఖమ్మం జిల్లాలో కూడా పారదర్శకంగా వ్యవస్థ ఉండాలని పేద ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. అదేవిధంగా కొన్ని రాజకీయ నాయకులపై అక్రమ కేసులు నమోదు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ, వాస్తవ పరిస్థితులను తెలుసుకోవడానికి సమగ్ర సర్వే నిర్వహించి జిల్లాలో ఉన్న మిగులు భూములను గుర్తించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అలా చేస్తే నిజంగా భూమిలేని పేదలకు న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో తెలంగాణ జన సమితి జిల్లా నాయకులు మాదాస్ శ్రీను, మండల నాయకులు మందడి వెంకటేశ్వరరావు, వడ్లమూడి వెంకట్ రాములు, నామరపు అచ్చయ్య, బస్వరపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా నాంచారమ్మ తల్లి ఆలయం 6 వ వార్షికోత్సవం

**కోదాడ మార్చి 11 (క్రైమ్ మిర్రర్):** కోదాడ పరిధిలోని తమ్మరలో గల ఎరుకల నాంచారమ్మ తల్లి ఆలయం 6 వ వార్షికోత్సవం బుధవారం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామునే అమ్మవారికి అభిషేకాలు జరిపి తీరొక్కపూలతో అందంగా అలంకరించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి కరుణాకటాక్షంతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ కుంభం ఉపేందర్, వైస్ చైర్మన్ రోశయ్య ఎరుకల కుల సంఘం అధ్యక్షులు వెలుగు లింగయ్య ఉపాధ్యక్షుడు సుల్తాని కృష్ణమూర్తి, స్థానిక కౌన్సిలర్లు రాయపూడి కాటం రాజు, సుల్తానీ సుజాత, రాంబాబు, గ్రామ పెద్దలు సామినేని రమేష్, ప్రమీల,నరేష్, రాధాకృష్ణ, అనంతరామయ్య, ఎలుకల కుల సంఘం నాయకులు భక్తులు పాల్గొన్నారు.



# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం:మంత్రి వివేక్ వెంకటస్వామి

**చెన్నూర్ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న మంత్రి, కలెక్టర్**

**చెన్నూర్, మార్చి 11 (క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలో రైతుల సంక్షేమం వారి ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనులు,భూగర్భ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. బుధవారం చెన్నూర్ పట్టణంలోని పాత మార్కెట్ కమిటీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ చైర్మన్ మహేష్ ప్రసాద్ తివారి, వైస్ చైర్మన్ పాపిరెడ్డి, సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సమక్షంలో వీరితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతు రుణమాఫీ కింద ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 23 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. త్వరలోనే రైతు భరోసా పథకం ద్వారా మరో 9 వేల కోట్ల రూపాయలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అత్యధిక మొత్తంలో పంట ఉత్పత్తులను కొనుగోలు చేస్తూ రైతులకు అండగా నిలుస్తోందని కొనియాడారు. చెన్నూర్ బస్సు డిపో ఏర్పాటులో ఉన్న భూ వివాదాన్ని త్వరగా పరిష్కరించి, హైదరాబాద్‌కు అదనపు బస్సు సర్వీసును ప్రారంభిస్తామన్నారు. అమృత్ పథకం ద్వారా ఇంటింటికీ తాగునీరు అందించే పనులు వేగవంతం చేశామని, వేసవిలో నీటి ఎద్దడి లేకుండా రూ.45 కోట్లతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. అంబేద్కర్ చౌరస్తా నుండి ట్యాంక్ బండ్ వరకు రహదారి విస్తరణ పనులు చేపడతామని, వ్యాపారులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. చెన్నూర్ మున్సిపాలిటీలోని 18 వార్డులలో ప్రత్యేక నిధులతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. అంతకుముందు జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష పాడ్లు, పెన్నులను మంత్రి పంపిణీ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ చెన్నూర్ పట్టణంలో నిర్మాణంలో ఉన్న 100 పడకల ఆసుపత్రి పనులను పరిశీలించి, పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా 5వ వార్డులో పారిశుధ్య పనులను, గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాన్ని స్వయంగా పరీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి షహబుద్దీన్, మున్సిపల్ చైర్ పర్సన్ పెద్దింటి పద్మ, వైస్ చైర్ పర్సన్ నాయకపు వినయ్, డిసిసి ప్రతినిధి రఘునాథ్ రెడ్డి, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.





# మరణించిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలోని అయ్యప్ప కాలనీలో కీర్తిశేషులు పోతగాని సత్తయ్య కూతురు పోతగాని భాగ్య అనారోగ్యంతో బుధవారం ఉదయం మరణించారు అనే సమాచారం తెలిసిన వెంటనే ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి వారి యొక్క కుటుంబ సభ్యులకు 5,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ గ్రామ పెద్దలు,ఏ జే ఆర్ టీం సభ్యులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కోతలను అరికట్టాలి

సిపిఎం డిమాండ్



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** విద్యుత్ కోతలను అరికట్టాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. బుధవారంసుంకిశాల గ్రామంలో విద్యుత్ కోతలను నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ ఇటీవల కాలంలో విద్యుత్ కోతలు పెరిగాయని ప్రస్తుతం వేసవికాలంలో ఇవి మరింత పెరగడంతో దీనివల్ల రైతులు విద్యుత్ ఎప్పుడు వస్తుందోనని ఎదురు చూడాల్సి వస్తుందని తమ మోటర్లు కాలిపోతున్నాయని దీనివల్ల రైతులు తీవ్రంగానష్టపోతున్నారని మరోవైపు జనావాసాల్లో ఉండే ప్రజలు విద్యుత్ కోతల వల్ల తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం అధికారులు విద్యుత్ కోతలను నివారించి సక్రమమైన విద్యుత్తును అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు,మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య,చెరుకు జంగయ్య,మంగ పాండు,పోలేపల్లి ఉప్పలయ్య,ఈతాప నగేష్,కాటేపల్లి వెంకటేశం,పోలేపల్లి పెద్ద స్వామి,బోదాసు సోములు,రాజు తదితరులు పాల్గొన్నారు.

## రామస్వామి కుటుంబానికి ఆర్థిక సహాయం

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (కడ్తాల్) :** కడ్తాల్ మండల కేంద్రంలో మక్తమాదారం గ్రామపంచాయతీకీ చెందిన అర్కోటం రామస్వామి అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం హైదరాబాద్ హాస్పిటల్ లో మృతి చెందారు. స్థానిక టిఆర్ఎస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కడ్తాల్ మాజీ జడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ రామస్వామి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఏలాంటి సాయ సహకారాలు కావాలన్నా తన ట్రస్ట్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని అన్నారు. తన రాధాకృష్ణ మెమోరియల్ చారి ట్రబుల్ ట్రస్ట్ ద్వారా రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నరసింహ గౌడ్, ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ సులోచన సాయిలు, మాజీ ఎంపిటిసి మంజుల చంద్రమౌళి, గ్రామ కమిటీ అధ్యక్షుడు సత్యనారాయణ, నాయకులు కృష్ణయ్య, ప్రభాకర్, జంగయ్య, చందు, శ్రీకాంత్, బాలకృష్ణ, నరేందర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నేరాల నివారణపై అవగాహన సదస్సు

- జీవితం ఒక్కటే.. ఆదర్శవంతంగా జీవించాలి...
- సూర్యాపేట ఎస్పీ.కె నరసింహ ఐపిఎస్
- అత్యాశకు పోయి సైబర్ మోసాలకు గురై ఆర్థికంగా నష్టపోవద్దు
- డిజిటల్ మని మార్పిడిలో జాగ్రత్తలు పాటించాలి.
- తప్పులు చేసేవారిని సంస్కరించి నేరరహిత సమాజం నిర్మించాలి.
- తప్పుడు మార్గంలో నడిచే పిల్లలను తల్లిదండ్రులు హెచ్చరించాలి.
- రోడ్డు ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలి.
- మహిళలను గౌరించే సమాజం మరింత అభివృద్ధి చెందుతుంది.
- డ్రగ్స్ మత్తుతో జీవితం నాశనం అవుతుంది, డ్రగ్స్ కు దూరంగా ఉండాలి.






**కోదాడ మార్చి 11 ( క్రైమ్ మిర్రర్ ):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నేరరహిత సమాజ నిర్మాణం, పౌరుల బాధ్యత, మహిళల భద్రత, సైబర్ మోసాల నివారణపై ఈరోజు సూర్యాపేట జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో మునగాల మండల పరిది ఆకుపాముల గ్రామంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు పాల్గొని నేరరహిత సమాజ నిర్మాణం, పౌరుల బాధ్యతకు సంబంధించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. బినాన్స్, క్రిప్టో కరెన్సీ లాంటి డిజిటల్ మనీ మార్పిడిలో జాగ్రత్తలు పాటించాలని అత్యాశకు వెళ్లి సైబర్ మోసగాళ్లకు చిక్కుకొని సైబర్ నేరాల్లో చుక్కోవద్దని హెచ్చరించారు, డిజిటల్ కరెన్సీ మార్పిడి చేసే విషయంలో అధిక డబ్బు సంపాదించాలనే అత్యాశకు పోయి ఈ ప్రాంతంలో చాలామంది యువత సైబర్ మోసగాళ్ల ద్వారా డబ్బును పొంది సైబర్ నేరాల్లో చిక్కుకున్నారని తెలిపారు. ప్రస్తుత సమాజానికి డ్రగ్స్ అనే చీడపీడ పట్టిందని ఈ డ్రగ్స్ నిర్మూలించకపోతే సమాజంలో నేరప్రవృత్తి పెరుగుతుందని, పౌరులు డ్రగ్స్ మత్తుకు బానిసలై జీవితాన్ని అంధకారం చేసుకుంటున్నారని తెలిపారు, ఇలాంటి డ్రగ్స్ ను మన సమాజం నుండి ప్రాలదోలాల్సిన, తొలగించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. తప్పులు చేసే వారిని సంస్కరించి నేరరాహిత సమాజాన్ని నిర్మూలించాలని అన్నారు. దీనికోసం పోలీసులతో భాగస్వామ్యమై డ్రగ్స్, గంజాయి కి సంభందించిన సమాచారం పోలీసు వారికి ఇవ్వాలని కోరారు. చాలా మంది యువత చెడు అలవాట్లకు గురవుతున్నారు, పిల్లల నడవడికను తల్లిదండ్రులు గమనించాలి, తప్పుడు మార్గంలో వెళ్లే పిల్లలను తల్లిదండ్రులు మందలించాలి అన్నారు. ప్రేమ ఆకర్షణలకు లోనై పిల్లలు బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారు అని తెలిపినారు. అజాగ్రత్తగా వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. వాహనదారులు జాగ్రత్తలు పాటించాలి. తప్పుడు మార్గంలో వాహనాలు నడపవద్దు, రహదారులపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపవద్దు, ద్విచక్ర వాహనంపై ప్రయాణించే వారు హెల్మెట్ ధరించాలి, సీట్ బెల్ట్ పెట్టుకోవాలి అని కోరారు. డిఫెన్సివ్ డ్రైవింగ్ చేస్తే ప్రమాదాలను నివారించవచ్చు అన్నారు. రాష్ట్ర పోలీసు ప్రతిష్టాత్మకంగా అరైవ్ అలైవ్ అనే రోడ్డు భద్రత కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం అన్నారు. ఆకుపాముల గ్రామ సమీపంలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి అని గుర్తు చేశారు. గ్రామ ప్రజలు రహదారి వినియోగంలో జాగ్రత్తగా ఉండాలి అని కోరారు. మహిళలను గౌరవించే, పూజించే సమాజం అభివృద్ధి చెందుతుంది అన్నారు, మహిళలను గౌరవించాలి అని కోరారు. మహిళల భద్రతకు పోలీసు శాఖ అధిక ప్రాధాన్యం ఇస్తుంది అన్నారు. షి టీమ్స్, పోలీస్ భరోసా టీం పని చేస్తున్నాయి అన్నారు. మహిళల, బాలల రక్షణలో చట్టాలు బలోపేతం చేయబడ్డాయి మహిళలను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోదాడ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచ్.సైబర్ సెక్యూరిటీ సెల్ ఇన్స్పెక్టర్ లక్ష్మి నారాయణ, మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, కోదాడ టౌన్ ఇన్స్పెక్టర్ శివ శంకర్, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్, ఇతర ఎస్సైలు రవీందర్, ఏడుకొండలు, కోదాడ ట్రాన్స్పోర్ట్ ఇన్స్పెక్టర్ రామాచారి, పోలీసు సిబ్బంది, గ్రామ పెద్దలు, యువత, గ్రామ పౌరులు ఉన్నారు.

# అంబట్ పల్లి గ్రామంలో వాల్మీకి బోయ సంఘం ఏర్పాటు



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** వాల్మీకి బోయలను సామాజికంగా, విద్యాపరంగా అభివృద్ధి చేయడానికి మరియు రాజకీయ గుర్తింపు తీసుకురావడానికి కృషి చేస్తు ఉపాధి కల్పనకు అంబట్ పల్లి గ్రామంలోని గ్రామ సర్పంచ్ గుజ్జుల లావణ్య శంకర్ ఆధ్వర్యంలో వాల్మీకి బోయ సంఘం ఏర్పాటు చేశారు. సంఘం అధ్యక్షుడుగా గుజ్జుల యుగేందర్, ఉపాధ్యక్షుడిగా గుజ్జుల సాయి కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా గుజ్జుల మహేష్ , కోశాధికారిగా వడ్ల మహేందర్, ప్రచార ప్రచార కార్యదర్శిగా గుజ్జుల రాజ్ కుమార్, మరియు కార్యవర్గ సభ్యులు దేవేందర్ శంకర్ మనోజ్ భానుచందర్ రవితేజ భరత్ శ్రీను నగేష్ వెంకటేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు గుజ్జుల యుగేందర్ మాట్లాడుతూ...కుటుంబ పోషణ కోసం వేట గాడుగా ఉన్న వాల్మీకి దొంగగా మారి దారి దోపిడీలు చేశారని, ఆ తర్వాత నారద మహా ముని దివ్యోపదేశంతో కొన్ని సంవత్సరాలుగా ధ్యానంలో ఉన్నారన్నారు. ఆ తర్వాత రామాయణ కావ్యాన్ని రచించారని చెప్పారు. మనిషిలో మార్పు వస్తే మహర్షి కాగలరు అని నిరూపించింది వాల్మీకి మహర్షి అని తెలిపారు. వాల్మీకి మహర్షి జీవితం మానవులకు ఆదర్శప్రాయమని, ఆయన జీవితాన్ని ముందు తరాలకు తెలియజేయాలని సూచించారు.



# ప్రజా పాలనలో భాగంగా

వాటర్ ట్యాంక్ శుభ్రం చేయించిన సర్పంచ్ నాగంపల్లి శ్యాంసుందర్

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామంలో ప్రజా పాలన భాగంలో వాటర్ ట్యాంకులను శుభ్రపరచడం జరిగింది మరియు ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించడం జరిగింది. మురికి కాలువలను తీయడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగంపల్లి శ్యాంసుందర్ ఉపసర్పంచ్ జుంజు రాజు పంచాయతి సెక్రటరీ శారద ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఈ సత్యం వార్డ్ మెంబర్స్ సాపిడి అనిత దొడ్డి నరసింహ ఆశా వర్కర్స్ గ్రామపంచాయతీ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్య లేకుండా చేస్తా

పెద్దకాపర్తి సర్పంచ్ కాటశీ వెంకటేశం



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం పెద్దకాపర్తి లో విద్యుత్ సమస్యలు లేకుండా చేయడానికి నడుంబిగించిన పెద్దకాపర్తి సర్పంచ్ కాటశీ వెంకటేశం పాలకవర్గం కురు యాదయ్య మఠ్రి హరీష్ రెడ్డి ఆనగంటి నరేష్ వార్డులలో వచ్చే వేసవి కాలం కావడంతో మంటలు రాకుండా లూజ్లైన్లు ఉన్నచోట స్తంభాలను నాటి వైర్లు బిగించిన విద్యుత్ సిబ్బంది .

# పరిసరాల పరిశుభ్రతనే ప్రథమ లక్ష్యం

కొండ్రిగానిబోడు తండా సర్పంచ్ శారదా బిక్కునాయక్

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి(కడ్తాల్):** పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మానవాళి మనుగడ కొనసాగుతోందని కనుక కొండ్రిగాని బోడు తండాలో పరిసరాల పరిశుభ్రతనే ప్రథమ లక్ష్యంగా తీసుకున్నట్లు సర్పంచ్ బాణావత్ శారద బిక్కు నాయక్ తెలిపారు. 99 రోజుల ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక లో భాగంగా బుధవారం సర్పంచ్ మరియు ఓ హెచ్ ఎస్ ఆర్ ట్యాంక్ పరిశుభ్రత కార్యక్రమం చేపట్టినట్లు సర్పంచ్ చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో పల్లెల అభివృద్ధి కోసం నిధులు కేటాయిస్తూ మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తోందని చెప్పారు. తండాలో ప్రజలంతా పార్టీలకతీతంగా తండా అభివృద్ధి కోసం సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ యశోద రాజు నాయక్, వార్డు సభ్యులు సభవత్ నిర్మల, మూన్య నాయక్, సభవత్ పాండు నాయక్, వాలియా నాయక్ తండా ప్రజలు పాల్గొన్నారు



# ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో...

శంకర్ కొండ తండాలో ఉచిత వాటర్ ప్లాంట్ ఏర్పాటు

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి(వెల్దండ):** వెల్దండ మండలం శంకర్ కొండ తండాలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి తన సొంత నిధులతో తండా ప్రజల దాహార్తిని తీర్చడానికి ఉచిత వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశారు. గత పర్యటనలో తండా ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రూ. 1.50లక్షలతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను బుధవారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గత పర్యటనలో దాదాపు రూ.15 లక్షలతో సి.సి రోడ్లు మొదలగు పలు అభివృద్ధి పనులు పూర్తి చేసుకున్నామని వెనకబడిన గిరిజన తండాల అభివృద్ధికి తనవంతు సహకారం అందించడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని చెప్పారు. తండా ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని తాగునీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చాలా ప్రాంతాలలో సరైన నీటిశుద్ధి వసరులు లేక ఆరోగ్యవంతమైన నీటిపై అవగాహన రాహిత్యంతో కూడా ప్రజలు సాధారణ నీరు త్రాగడం వలన అనారోగ్యం పాలవుతున్నారని, నా వంతు ప్రయత్నంగా ప్రతి తండాకు శుద్ధమైన త్రాగునీటిని మా ఐక్యత ఫౌండేషన్ సహకారంతో అందించేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ప్రతి తండాలో ప్రజలకు రక్షిత త్రాగు నీరు అందించే ప్రయత్నంలో భాగంగానే శంకర్ కొండ తండా మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ వాటర్ ప్లాంట్ గ్రామ పంచాయతీ పరిధిలోని గన్యభగత్, సంఠ్రలగడ్డ మొదలగు తండాలకు కూడా త్రాగునీటి సమస్య పరిష్కారం అయ్యిందని అన్నారు. మా తండా అభివృద్ధికి అడిగిన వెంటనే తమ సమస్యలు తీరుస్తున్న సుంకిరెడ్డికి ఎల్లపుడు రుణపడి ఉంటామని, మా శంకర్ కొండ తండా నుండే సుంకిరెడ్డి ప్రయాణం ప్రారంభించడం మా అదృష్టంగా భావిస్తున్నామని తండవాసులు ఆనందం వ్యక్తం చేశారు. మా గ్రామంలో గతంలో కూడా రూ.15 లక్షల తో రోడ్ల నిర్మాణానికి సహకారం అందించి తండా అభివృద్ధిలో భాగం అయ్యారని, ప్రస్తుతం మేము మా త్రాగునీటి సమస్య గురించి చెప్పగా వెంటనే స్పందించి మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి మా త్రాగు నీటి దాహార్తి తీరుస్తున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇస్లావత్ రవీందర్ నాయక్, ఉప సర్పంచ్ పరమేశ్వరి విజయ్, మాజీ సర్పంచ్ నారాయణ పలుగుతండ సర్పంచ్ రమేష్ నాయక్, శంకర్ కొండ వార్డు సభ్యులు కళ్యాణ్, గాన్సీరామ్, రవి, గోపాల్, రత్ని, బుజ్జి స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల చైతన్యానికే స్వయం పరిపాలన



సౌమ్య విద్యామందిర్‌లో ఉల్లాసంగా స్వపరిపాలన దినోత్సవం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాభావం పెంపొందించడమే లక్ష్యంగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు పాఠశాల వ్యవకర్త బొడిగె రవీందర్, ప్రిన్సిపల్ బొడిగె విజయ్ కుమార్ తెలిపారు. చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరోజు పాటు అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రిన్సిపల్, ఉపాధ్యాయుల పాత్రలను పోషిస్తూ తమ ప్రతిభను ప్రదర్శించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పాఠశాల నిర్వహణను విద్యార్థులే చేపట్టి అందరినీ ఆకట్టుకున్నారు. ప్రిన్సిపల్‌గా బోగ ఆనంది, మెట్టు వర్షిత, విద్యాశాఖ మంత్రిగా కొత్త ప్రణీత్ కుమార్, జిల్లా కలెక్టర్‌గా భూతం రిషా కుమారి, డిప్యూటీ కలెక్టర్‌గా ఈరటి వర్షిత, జెడ్పీ చైర్‌పర్సన్‌గా గుజ్జ జ్యోతి, డీఈవోగా మెట్టు శివతేజ, డిప్యూటీ డీఈఓగా ఆకుల సుప్రీత్, ఎంఈఓగా కోడి ఇందు, ఎంపీడీవోగా లోడే దివ్యశ్రీ, ఎంపీవోగా లోడే కార్తీక్ బాధ్యతలు నిర్వహిస్తూ పాఠశాల, తరగతుల నిర్వహణను పర్యవేక్షించారు. ఉపాధ్యాయులుగా కార్తీక్, ప్రణవి, సహస్ర, శ్రీరామ్, శ్రీకృష్ణప్రియ, రిచిత, అనుశ్రీ, పవిత్ర, శృతి, ప్రత్యూష, సారిక, కావ్య, మంజునాథ్, లక్ష్మీ ప్రసన్న, మోక్షజ్ఞ, ప్రతీక్, యశశ్రీ, అలీనా తరన్నం, అజయ్ కుమార్, అరణ్యశ్రీ యాదవ్, నేహిత, ప్రేమ్ కుమార్, వీణ, అఖిల్ గౌడ్, ఆర్యన్ గౌడ్, దీపక్, శశిధర్ తదితరులు ప్రత్యేక అలంకరణలో ఉపాధ్యాయులను అనుకరిస్తూ తోటి విద్యార్థులకు పాఠాలు బోధించిన తీరు అందరినీ ఆకట్టుకుంది. వివిధ హోదాల్లో విద్యార్థులు విధులు నిర్వహించడం చూసిన తల్లిదండ్రులు మురిసిపోయారు. తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయుల ముందే ఉపాధ్యాయుల అవతారం ఎత్తిన విద్యార్థులు పాఠాలు బోధిస్తూ విశేషంగా మెప్పించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల్లోని ప్రతిభ, నైపుణ్యాలను వెలికితీసేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడిందని తెలిపారు. రాజకీయ నాయకుల పాత్రలో ఉన్న విద్యార్థులు ప్రత్యేక వాహనాల్లో పాఠశాలకు చేరుకుని కార్యక్రమానికి మరింత ఆకర్షణను తీసుకువచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యవకర్త బొడిగె రవీందర్, ప్రిన్సిపల్ బొడిగె విజయ్ కుమార్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు పిల్లలలో మనోవికాసం, నాయకత్వ లక్షణాల పెంపొందనకు దోహదపడతాయని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి ఎంత బాధ్యతతో కూడుకున్నదో ఒకరోజు అనుభవంలో నేర్చుకున్నామని విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయ బృందం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బొడిగె రవీందర్, ఉపాధ్యాయులు బొడిగె రాణి, రుద్రారపు లావణ్య, మునుకుంట్ల వేణు, ఈరమళ్ల లూసిక, మునుకుంట్ల స్వాతి, బెల్లంకొండ రాజేశ్వరి, కోనేటి యాదగిరి, సురోజు హర్షిని, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలపై ఉన్న మమకారంతో పాఠశాలలో సౌకర్యార్థం 2001 – 02 విద్యార్థులు

- 2001 - 02 బ్యాచ్ ను ఆదర్శంగా తీసుకోవాలి
- 2001- 2002 బ్యాచ్ విద్యార్థుల సేవలు అభినందనీయం
- మండల విద్యాధికారి తల్లమల్ల మల్లేశం
- ప్రభుత్వ పాఠశాలకు 1 బీరువా బహుకరణ
- 2025 - 26 పదవ తరగతిలో
- ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు బహుమతులు ప్రకటన
- సీసీ కెమెరాలు ఏర్పాటు కు ప్రకటన
- అభినందించిన మండల విద్యాధికారి తల్లమల్ల మల్లేశం

**మునుగోడు మార్చ్ 11 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల బలోపేతం కోసం సహకరించాలి మండల విద్యాధికారి తల్లమల్ల మల్లేశం పేర్కొన్నారు.. మునుగోడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001 – 02 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాలపై ఉన్న మమకారంతో పాఠశాలలో సౌకర్యార్థం పాఠశాలకు 1 బీరువా అందజేశారు..4 సీసీ కెమెరాలు ఏర్పాటు తోపాటు 2025 – 26 సంవత్సరంలో 10 వ తరగతిలో పాఠశాలలో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థికి 12 వేల రూపాయలు, ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థికి 7 వేల రూపాయలు,తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థికి 5 వేల రూపాయలు నగదు ప్రోత్సాహ బహుమతులు అందజేస్తామని ప్రకటించడం జరిగింది...ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి తల్లమల్ల మల్లేశం పాల్గొని మాట్లాడారు..చదివిన పాఠశాలను చదువు చెప్పిన గురువులను మరచిపోకుండా గుర్తుకు ఉంచుకొని పాఠశాల సౌకర్యార్థం ఏర్పాటు చేయడానికి ముందుకు రావడం..ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఆర్థికంగా బరోసా కల్పించడం అభినందనీయం అని,ప్రతి ఒక్కరు 2001 – 02 పూర్వ విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని పాఠశాల అభివృద్ధికి ముందుకు రావాలని కోరారు..పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల ప్రసాద్ మాట్లాడుతూ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ ,ద్వితీయ, తృతీయ నగదు బహుమతులు అందించి విద్యార్థులకు వెన్నంటి ఉండడానికి ముందుకు రావడం అభినందనీయం అన్నారు. పాఠశాల మనది మన అందరిదీ ప్రతి ఒక్కరు ఈ పూర్వ విద్యార్థులను ఆదర్శంగా



తీసుకోవాలని కోరారు..పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని,విద్యార్థి భవిష్యత్తు తరగతి గదిలోనే రూపుదిద్దుకోవడం జరుగుతుంది, విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపైన ఉందన్నారు. క్రమశిక్షణతో ఉండి గురువులను గౌరవిస్తూ ,ప్రతి ఒక్కరు కష్టపడి చదివి పాఠశాలకు,గ్రామానికి, తల్లితండ్రులకు మంచి పేరు తేవాలని, ఉన్నత స్థాయిలో ఎదగాలని, భవిష్యత్ లో మీరు కూడా చదివిన పాఠశాల అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కోరారు..పాఠశాల అభివృద్ధికి ఎప్పుడు తోడ్పాటును అందిస్తామని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో.2001 – 02 పూర్వ విద్యార్థులు పెరుమాళ్ళ ప్రమోద్ కుమార్,కూరెళ్ళ జ్ఞానేశ్వర్,ఈద ప్రవీణ్,బొల్లు సైదులు,చెరుకు నరేందర్, ముచ్చపోతుల శ్రవణ్ కుమార్ నారగోని శ్రీశైలం, అబ్బనగోనీ బాలకృష్ణ,పాఠశాల చైర్మన్ పందుల ఎల్లమ్మ,పాఠశాల ఉపాధ్యాయులు కే సత్తిరెడ్డి,రత్నయ్య,అన్నపురెడ్డి, వెంకటేశ్వర్లు,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు..

# హైడ్రా చేపట్టిన చెరువులతో పాటు మిగతా చెరువులను కూడా అభివృద్ధి చేయాలి : సబితా ఇంద్రారెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గంలోని జిహెచ్ఎంసి పరిధిలో ఉన్న మంత్రాల చెరువును మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా వచ్చిన తర్వాత చెరువుల సుందరీకరణ బాగుందని చెప్పడం మంచిదేనని, అయితే మిగతా చెరువులను కూడా అదే విధంగా సుందరీకరణ చేయాలని, కేసీఆర్ హయాంలో వందలాది చెరువులు సుందరీకరణ చేసినప్పటికీ ప్రస్తుతం వాటికి సరైన నిర్వహణ లేక చెరువుల్లో గడ్డి, గుర్రపు డెక్క పెరిగి శానిటేషన్ సరిగా లేక అస్తవ్యస్తంగా మారి దుర్వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఒకప్పుడు ఎట్లున్న చెరువు ఎట్లయిపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తూ కోట్ల రూపాయలు ఖర్చు చేసి అభివృద్ధి పనులు చేసినప్పటికీ గడిచిన రెండు సంవత్సరాలుగా సరైన నిర్వహణ లేకపోవడం వల్ల ఓపెన్ జిమ్ పరికరాలు పాడైపోతున్నాయని, చిల్డ్రన్స్ పార్క్ వంటి సదుపాయాలను కూడా మున్సిపల్ సిబ్బంది పట్టించుకోకుండా శానిటేషన్ లేక అస్తవ్యస్తంగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువు పరిసరాల్లో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి అధికారులు స్పందించి ముఖ్యంగా మంత్రాల చెరువులో ఉన్న గుర్రపు డెక్కన్



తొలగించి చెరువును శుభ్రపరచాలని, అలాగే ఓపెన్ జిమ్, చిల్డ్రన్స్ పార్క్ ప్రాంతాల్లో శానిటేషన్ చర్యలు చేపట్టి ఫాగింగ్ నిర్వహించి అధికంగా ఉన్న దోమల బెడదను తగ్గించాలని డిమాండ్ చేశారు. చెరువు నిర్వహణ బాధ్యతను శాశ్వతంగా ఒక సంస్థ లేదా బాధ్యత గల వ్యక్తికి అప్పగించాలని, అంతేకాకుండా మిగిలిన అభివృద్ధి పనులు నాసిరకంగా జరుగుతున్నాయని, నాణ్యత పాటించకుండా పనులు చేపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ, నాణ్యమైన పనులు నిర్వహించి త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని, అంతేకాకుండా టాయిలెట్ల నిర్మాణం, పోలీస్ అవుట్ పోస్ట్ వంటి వాటికి స్థలాన్ని చూపించడం జరిగిందని, అటు పనులు కూడా త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయాలని ముఖ్యంగా జోనల్ కమిషనర్ స్పందించాలని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు.

# 9వ వార్డులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపల్ పరిధిలోని 9వ వార్డు నుండి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహించడం జరిగింది పరిసరాలు శుభ్రం చేయడం జరిగింది కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గుండెబోయిన సైదులు శ్రీ లక్ష్మి, కౌన్సిలర్ ఎరుపుల పరమేష్, దేశపాక శ్రీలత రాజేష్, బొబ్బలి రామ్ రెడ్డి సందీప, కుక్కల మోహన్, కోనేటి ఎల్లయ్య,గాలి లింగయ్య యాదమ్మ, జెరిపోతల సత్యనారాయణ, నిమ్మలగోటి శ్రీను, నాగిళ్ల సుధాకర్, షేక్ షబానా అజీమ్ , బెల్లీ సత్తయ్య, పాటి మాధవరెడ్డి, మహేష్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు





# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామానికి చెందిన కోరమోని శ్రీను కు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో అనారోగ్యం తో చికిత్స పొందుతు మంజూరైనా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ 60.000రూపాయలు అందజేసిన సర్పంచ్ నాగంపల్లి శ్యామ్ సుందర్ ఈ కార్యక్రమం లో ఆరూరి రాములు శ్రీనివాస్ బేంబిరి శ్రీను సాపిడి అశోక్ ధనయ్య మోకిడి నర్సింహ్ యూత్ అధ్యక్షులు నందిపాటి అరుణ్ సోమయ్య జీడయ్య తదితరులు పాల్గొన్నారు.

# సంజయ్ దాస్ అడుగు ఎటు వైపు.



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** విద్యార్థి నేత గా సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న సీనియర్ రాజకీయ నాయకుడు తెలంగాణ ఉద్యమ నేత కూనూరు సంజయ్ దాస్ గౌడ్ ఉగాది తరువాత తన రాజకీయ భవిష్యత్తుపై కీలక నిర్ణయం తీ సు కో న ు న్న ట్లు సమాచారం. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న ఆయన, ప్రస్తుతం ఏ రాజకీయ దిశగా అడుగులు వేస్తారన్నది రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఉగాది అనంతరం శుభ ముహూర్తంలో ఆయన తన అనుచరులతో, మిత్రులతో సమావేశమై తదుపరి రాజకీయ అడుగులపై నిర్ణయం ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది. సొంతగూటిగా భావించే బీఆర్ఎస్ వైపు వెళ్తారా, లేక తెలంగాణ జాగృతి సంస్థలో కీలక పాత్ర పోషిస్తారా, లేక అధికార కాంగ్రెస్ పార్టీలో చేరుతారా అన్న విషయంపై ఆసక్తి నెలకొంది. సంజయ్ దాస్ గౌడ్ తీసుకునే నిర్ణయం ప్రాంతీయ రాజకీయాలపై ప్రభావం చూపే అవకాశముందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. ఆయన అనుచరులు, ప్రజలు కూడా ఉగాది తర్వాత ప్రకటించనున్న నిర్ణయాన్ని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తెలంగాణ ఉద్యమ సమయం నుండి మొదటి నుండి బీ.ఆర్. ఎస్ పార్టీ, తెలంగాణ జాగృతి లో కొనసాగినారు అగ్రనేతలు మాజీ మంత్రులు కేటీఆర్, గుంతకండ్ల జగదీష్ రెడ్డి తో పాటు తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత దగ్గర మంచి పేరు ఉన్నా సంజయ్ దాస్ వారికి అత్యంత సన్నిహితుడిగా ముఖ్య అనుచరుడిగా అప్పట్లో ముద్ర ఉండేది ఇప్పటికే ఆ నేతలు చేరిక పై సంప్రదింపులు జరిపినట్లు తెలుస్తుంది..ఆలాగే ప్రస్తుత అధికార కాంగ్రెస్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మొదటి సారి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తోడు నీడ వలె వెన్నంటే ఉన్నాడు సంజయ్ దాస్ ఆ దిశగా కాంగ్రెస్ వైపు వెళ్తారా అనే చర్చ రాజకీయ వర్గాల్లో జోరుగా నడుస్తుంది. ఎన్నో ప్రజాపోరాటాలు, సేవ కార్యక్రమాలు చేసిన, చేస్తున్న సంజయ్ దాస్ కి ప్రజల్లో మంచి పట్టు, పేరు ఉంది ఆయన తీసుకునే నిర్ణయం సర్వత్ర ఆసక్తి నెలకొంది. ఈ సందర్భంగా సంజయ్ దాస్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజల ఆశయాలు, తెలంగాణ ఆత్మగౌరవాన్ని దృష్టిలో ఉంచుకుని తాను నిర్ణయం తీసుకుంటానని పేర్కొన్నారు. త్వరలోనే పూర్తి వివరాలను వెల్లడిస్తానని తెలిపారు.

# మోట కొండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలి
యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**యాదాద్రి భువనగిరి జిల్లా, మార్చి 11, క్రైమ్ మిర్రర్ :** ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు వైద్యాధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్య చికిత్స అందించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. బుధవారం మోటకొండూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆసుపత్రిలో వైద్యులు , సిబ్బంది రోజు వస్తున్నారా లేదా అని అటెండన్స్ రిజిస్టర్ ను పరిశీలించారు. ఆసుపత్రి లో ఎంతమంది వైద్య సిబ్బంది పని చేస్తున్నారని ఆరా తీశారు. ఇంకా ఏమైనా వైద్య సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉన్నాయా అని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రోజు ఓ.పి కి ఎంతమంది పేషెంట్లు వస్తున్నారని, వాళ్ళకి ఏమైనా టెస్టులు అవసరమైతే ఇక్కడ ల్యాబ్ లో చేస్తున్నారా, బయటకు పంపిస్తున్నారా అని తెలుసుకున్నారు. ల్యాబ్ లో రెగ్యులర్ గా ఏ ఏ టెస్టులు చేస్తున్నారని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పేషెంట్ లకి సరిపడా మందులు అందుబాటులో ఉన్నాయా, ఉంటే పేషెంట్లకి ఏవి మెడిసిన్స్ ఇస్తున్నారని, మందుల స్టాక్ రిజిస్టర్ లో నమోదు చేస్తున్నారా లేదా అని రిజిస్టర్ ను పరిశీలించారు. ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న రోగులతో కలెక్టర్ మాట్లాడుతూ.. ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందిస్తున్నారా అని పేషెంట్ ని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి కి చెకప్ కోసం వచ్చిన గర్భిణీ స్త్రీ లతో కలెక్టర్ మాట్లాడారు. రెగ్యులర్ గా వచ్చి చెకప్ చేయించుకోవాలని వారికి సూచించి ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలన్నారు. ఆరోగ్యము పట్ల తగు జాగ్రత్త వహిస్తే పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# గోడౌన్ లను ఆకస్మికంగా తనిఖీ చేసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో) :** నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ లోని గిడ్డంగుల సంస్థ గోడౌన్ లను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోడౌన్ లలో నిల్వ చేస్తున్న సన్న బియ్యాన్ని పరిశీలించారు. బియ్యం నాణ్యతను, నిల్వలను, పరిశీలించడంతోపాటు రేషన్ దుకాణాలకు సరఫరా చేయాల్సిన బియ్యం సక్రమంగా ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు. బియ్యం నిల్వల్లో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మండలంలోని కోర్లగూడెం గ్రామానికి చెందిన బచ్చలకూరి అభినయ్ ఇటీవల ఇంటర్ పరీక్షలు రాసి వస్తుండగా బైక్ ప్రమాదం జరిగి చికిత్స పొందుతూ బుధవారం మరణించారు. విషయం తెలుసుకున్న రాయల నాగేశ్వరరావు అభినయ్ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు, రాయగూడెం సర్పంచ్ బోయిన వేణు, నంబూరి రామారావు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడవల్లి నాగరాజు, కోడిరెక్కల వినోద్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ఎఫ్ఐ జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ విజేతలకు అభినందన సభ

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి టాలెంట్ టెస్ట్ విజేతలకు ఘనంగా అభినందన సభ నిర్వహించామని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ తెలియజేశారు. విద్య ద్వారానే ఉన్నత శిఖరాలకు చేరుకోగలమని ఎన్ని సమస్యలు వచ్చినా విద్యను వదలొద్దని ఎస్సార్ అండ్ బిజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ సూరంపల్లి రాంబాబు తెలిపారు విద్యార్థులు హక్కులు సాధించుకునే దానికోసం కదలాలని లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి సురేష్ తెలిపారు. జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా నాలుగువేలు మంది విద్యార్థులు రాసిన టాలెంట్ టెస్ట్ లో జిల్లాస్థాయి మొదటి స్థానంలో

1. పి నవదీప్ గీతాంజలి పాఠశాల
2. పి. హంసిని న్యూ విజన్ పాఠశాల
3. పి లోహిత్ శ్రీనివాస్ భరత్ పాఠశాల మధిర
4. సాయి దీక్షిత్ త్రివేణి
5. మోటే జాహ్నవి క్రియేటివ్
6. జె జస్వంత్ సాయి హర్ష నిర్మల్ హృదయ
7. ఈ సాయి కృష్ణ తెలంగాణ గ్రామర్ స్కూల్ కల్లూరు
8. వి రిషిత కృష్ణ వాణి వివేకానంద వైరా
9. యు చరణ్ హార్వెస్ట్
10. యు వేదశ్రీ గీతాంజలి




ప్రభుత్వ పాఠశాలల్లో అత్యధిక ప్రతిభ జడ్పీహెచ్ఎస్ కొదుమూరు పాఠశాలకు సంబంధించిన ఎస్కే అబ్దుల్ కలాం సిహెచ్ సమన్వి ఇందిరానగర్ పాఠశాల బి వైష్ణవి బీసీ గురుకుల వైరా విద్యార్థులు అత్యధిక ప్రతిభను కనబరిచారని తెలియజేశారు ఈ యొక్క టాలెంట్ టెస్ట్ విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ పక్షాన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వి రాజు ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు గుర్రం రాజేష్ జిల్లా ఉపాధ్యక్షురాలు సాత్విక జిల్లా కమిటీ సభ్యులు సింధు ఖమ్మం డివిజన్ అధ్యక్షులు త్రినాథ్ నాయకులు లోకేష్, లోహిత్ కుమార్,శ్యామ్, జానీ పాషా, మనోజ్, కీర్తన, లెజెండ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మల్లయ్య వివిధ పాఠశాలల టీచర్స్ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు



# ఓటర్ల నమోదుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

ఓటర్ జాబితా మ్యాపింగ్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్
యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**యాదాద్రి జిల్లా,మార్చి 11,క్రైమ్ మిర్రర్ :** యాదగిరిగుట్ట మండలం లో నిర్వహిస్తున్న ప్రత్యేక ఎస్ఐఆర్ లో భాగంగా ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పోలింగ్ కేంద్రం నెం.145 ఇందిరా కాలనీ, యాదగిరిగుట్ట నందు ఓటర్ల వివరాలను పరిశీలిస్తూ మ్యాపింగ్ పనులను పరిశీలించారు. ఓటర్ల వివరాలు ఖచ్చితంగా నమోదు కావడానికి ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన అధికారులకు సూచించారు.ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రత్యేక ఎస్ఐఆర్ సక్రమంగా రూపొందించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మ్యాపింగ్ త్వరగతిన పూర్తి చెయ్యలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ గణేష్ నాయక్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు

ఆత్మీయ కలయికగా మారిన వీడ్కోలు సమావేశం

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:**ఐదేళ్ల పాఠశాల ప్రయాణం.. వెలకట్టలేని స్నేహాలు.. కన్నతండ్రిలా విద్యాబుద్ధులు నేర్పిన గురువులు.. ఇవన్నీ ఒక ఎత్తైతే, ఇప్పుడు ఆ గడప దాటి వెళ్తున్నామన్న బాధ మరో ఎత్తు మహాదేవపూర్ మండలం సూరారం ఎంపిపిఎస్ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం జరిగిన ఐదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం అత్యంత భావోద్వేగాల మధ్య జరిగింది. నాలుగవ తరగతి విద్యార్థులు ఐదవ తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఈ వీడ్కోలు సమావేశం కేవలం వేడుకగానే కాకుండా ఆత్మీయ కలయికగా మారింది. పాఠశాల ప్రాంగణంలో గడిపిన ప్రతి క్షణం విద్యార్థుల కళ్లముందు కదలాడాయి. తమను తీర్చిదిద్దిన ఉపాధ్యాయుల పాదాలకు నమస్కరిస్తూ విద్యార్థులు కృతజ్ఞతలు తెలుపుతున్నప్పుడు పలువురి కళ్ళు చెమర్చాయి. ఉపాధ్యాయులు నేర్పిన పాఠాలు తమ జీవితాలకు వెలుగునిస్తాయంటూ విద్యార్థులు ఉద్వేగంగా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేకల ఎర్రయ్య పాఠశాల ఉపాధ్యాయులు ప్రకాష్, నాగరాజు, త్రివేణి, రమ్య శ్రీ లు పాల్గొన్నారు.





## వైద్య కళాశాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

- యాదగిరిగుట్ట నూతన ప్రభుత్వ వైద్య కళాశాల స్థల పరిశీలన..
- యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**యాదాద్రి జిల్లా,మార్చి 11, క్రైమ్ మిర్రర్ :** యాదగిరిగుట్టలో నూతనంగా నిర్మించనున్న ప్రభుత్వ వైద్య కళాశాల స్థలాన్ని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని సందర్శించి, అక్కడ చేపట్టాల్సిన పనుల పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు . వైద్య కళాశాల నిర్మాణ పనులు ఎప్పటి నుండి ప్రారంభించారని,ప్రస్తుతం చేపడుతున్న ఏర్పాట్ల పనులను అధికారులు కలెక్టర్‌కు వివరించారు. అనంతరం వైద్య కళాశాల భవనానికి సంబంధించిన నమూనా మ్యాప్‌ను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు,వైద్య సిబ్బందికి అవసరమైన అన్ని సౌకర్యాలు ఉండేలా చూడాలన్నారు. వైద్య కళాశాల నిర్మాణ పనులను ఆలస్యం చేయకుండా వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.వైద్య కళాశాల పూర్తయితే జిల్లాలో వైద్య విద్యకు మరింత ప్రోత్సాహం లభించడమే కాకుండా, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని కలెక్టర్ తెలిపారు. పనులు ఎప్పుడూ ప్రారంభించారని అధికారులను అడిగి తెలుసుకున్నారు.వైద్య కళాశాల బిల్డింగ్ నమూనా మ్యాప్ ను ఆయన పరిశీలించారు. పనులు వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అధికారులు, ఇంజినీరింగ్ విభాగం డి.ఈ. తహశీల్దార్, సిబ్బంది పాల్గొన్నారు.



# దండోరా లేదు.. జనం లేరు.. అధికారుల జేబుల్లో 'గ్రామసభ'!

**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** పంచాయతీరాజ్ చట్టాన్ని పాతరేసిన తిరుమలాపూర్ సెక్రటరీ, సర్పంచ్.అక్రమ నిర్మాణాలకు పర్మిషన్లు ఇవ్వడానికే ఈ చీకటి తీర్మానాలా?

**ప్రజల ప్రశ్నలకు భయపడే రహస్య మీటింగ్‌లు**

తక్షణమే గ్రామసభను రద్దు చేయాలి: డిమాండ్ చేస్తున్న గ్రామస్తులు.ప్రజాస్వామ్యానికి పునాది లాంటి గ్రామసభలు, ఇప్పుడు అవినీతి అధికారుల చీకటి ఒప్పందాలకు అడ్డాగా మారాయి. ప్రజల భాగస్వామ్యంతో, పారదర్శకంగా జరగాల్సిన పంచాయతీ పాలన.. నాలుగు గోడల మధ్య, కొందరు స్వార్థపరుల కనుసన్నల్లో నడుస్తోంది. అక్రమ నిర్మాణాలకు ఎర్ర తివాచీ పరచడం కోసం, ఏకంగా పంచాయతీరాజ్ చట్టాన్నే తుంగలో తొక్కుతూ తిరుమలాపూర్ సర్పంచ్, సెక్రటరీ చేసిన బాగోతం తాజాగా వెలుగుచూసింది.

**దండోరా ఏదీ? కోరం ఎక్కడ?**

తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం నిబంధనల ప్రకారం, గ్రామసభ నిర్వహించడానికి కనీసం రెండు రోజుల ముందు గ్రామంలో విధిగా దప్పు (దండోరా) చాటింపు వేయించాలి. పంచాయతీ నోటీసు బోర్డుపై ఎజెండాను ప్రదర్శించాలి. కానీ, తిరుమలాపూర్‌లో ఇవేమీ జరగలేదు. ప్రజలకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా, కేవలం సెక్రటరీ, సర్పంచ్, మరియు కొందరు వార్డు సభ్యులు మాత్రమే ఒక గదిలో కూర్చుని తూతూమంత్రంగా సభను ముగించారు. చట్టప్రకారం గ్రామ ఓటర్లలో కనీస శాతం మంది హాజరైతేనే దానికి 'కోరం' (ఉబశీతీబఎ) ఉన్నట్లు లెక్క. అసలు ప్రజలే లేకుండా జరిగిన ఈ సమావేశాన్ని గ్రామసభగా ఎలా రికార్డుల్లో నమోదు చేస్తారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**అసలు టార్గెట్.. అక్రమ పర్మిషన్లే!**

ఈ రహస్య గ్రామసభ వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని స్పష్టమవుతోంది. ముఖ్యంగా ఇంటి నెంబర్ 3-106/2 లాంటి వివాదాస్పద ఇళ్లకు, మరియు నిబంధనలకు విరుద్ధంగా కడుతున్న





అక్రమ నిర్మాణాలకు అనుమతులు (పర్మిషన్స్) కట్టబెట్టడానికే అధికారుల ఈ నాటకం ఆడారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బహిరంగంగా గ్రామసభ పెడితే, నిలదీసే ప్రజల ముందు ఈ అక్రమ పర్మిషన్ల బండారం బయటపడుతుందనే భయంతోనే దండోరా వేయించకుండా దొంగచాటుగా తీర్మానాలు పాస్ చేసుకున్నారని విమర్శలు వస్తున్నాయి.చట్టం ఏం చెబుతోంది? వీళ్లు ఏం చేస్తున్నారు?ప్రజల ఆస్తులను కాపాడాల్సిన పంచాయతీ కార్యదర్శి (సెక్రటరీ), స్థానికుల జేబులు గుల్ల చేస్తూ అక్రమార్కులకు కొమ్ముకాయడం పంచాయతీరాజ్ చట్టం సెక్షన్ల ప్రకారం తీవ్రమైన నేరం. దండోరా లేకుండా చేసిన తీర్మానాలు చట్టబద్ధంగా చెల్లవు. కలెక్టర్, డీపీఓ స్పందించాలి!తిరుమలాపూర్ పంచాయతీలో జరుగుతున్న ఈ అవకతవకలపై జగిత్యాల జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో), మరియు మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) తక్షణమే స్పందించాలి. నిబంధనలకు విరుద్ధంగా జరిగిన ఈనాటి గ్రామసభను, అందులో చేసిన తీర్మానాలను వెంటనే రద్దు చేయాలి. అక్రమ నిర్మాణాలకు పర్మిషన్లు ఇచ్చిన సెక్రటరీ, సర్పంచ్‌ల రికార్డులను సీజ్ చేసి విచారణ జరపాలి. అధికారులు స్పందించకపోతే, ఈ అవినీతి వ్యవహారంపై న్యాయపోరాటం చేయడానికి, న్యాయస్థానాన్ని ఆశ్రయించడానికి కూడా వెనుకాడబోమని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.

## నకిలీ పత్రాలను సృష్టించి 400 గజాల స్థలాన్ని మరొకరికి రిజిస్ట్రేషన్ చేశారు

- ఏడుగురు నిందితులను అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించాము
- వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డి

**ఎల్బీనగర్ మార్చ్ 11, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలంలోని మునగనూరు గ్రామంలో సర్వేనెంబర్ 60, 74, 75, మరియు 76 లో గరిమెళ్ళ కామేశ్వరరావు కు చెందిన 400 గజాల ఖాళి స్థలాన్ని సూర్య అనే వ్యక్తి ముప్పల్ల సుజాత కు, నకిలీ పత్రాలను సృష్టించి రిజిస్ట్రేషన్ చేయించాడు. 400 గజాల స్థలం ఓనర్ గరిమెళ్ళ కామేశ్వరరావు బ్రతికి ఉండగానే అతను చనిపోయినట్లు డెత్ సర్టిఫికెట్ సృష్టించి రిజిస్ట్రేషన్ చేయించారు అని వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డి విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఇందులో ఎనిమిది మంది నిందితులు వల్లాల ప్రేమ్ కుమార్(గతంలో 10 కేసులలో నిందితుడు), కోట్ల నాగేంద్ర ప్రసాద్(గతంలో 8 కేసులలో నిందితుడు), ఎల్మాటి సుకుమార్ రెడ్డి(గతంలో మూడు కేసులలో నిందితుడు), ఇందుర్తి కృష్ణారెడ్డి, ముప్పాళ్ళ సుజాత, నల్లవెల్లి బాలమణి, తలాటి సులోచన, సూర్య అనే ఎనిమిది మంది నిందితులు కలిసి ఈ రిజిస్ట్రేషన్ చేయించారు, ఇందులో ఏ 5 గా ఉన్న ప్రధాన నిందితుడు సూర్య పరారీలో ఉన్నాడు. గరిమెళ్ళ కామేశ్వరరావు ఫిర్యాదుతో కేసు నమోదు చేసాము అని ఏసిపి అన్నారు. ఎనిమిది మంది నిందితులలో ఏడుగురిని అరెస్టు చేసి క్రైమ్ నెంబర్ 395/2026, యు.స్ 338,336(3), 340(2),316(2), 318(4), ర్. డబ్ల్యు 61(2) బి ఎన్ ఎస్ సెక్షన్ కింద కేసు నమోదు చేశామని కాశిరెడ్డి తెలిపారు. 2010 ఆ ప్రాంతంలో రిజిస్ట్రేషన్లు చేసుకున్న వారు ఒకసారి మీరు ఈ.సీలు చెక్ చేసుకుని అప్రమత్తంగా ఉండాలి అని ఏసిపి ప్రజలకు సూచించారు. నిందితుల వద్ద 5 మొబైల్ ఫోన్ లు, ఒక లాప్టాప్, సేల్ డీడ్ డాక్యుమెంట్ నెంబర్ 645 టు 1987 లను సీజ్ చేశాము, ఈ కేసులో వనస్థలిపురం ఇన్స్పెక్టర్ టి మహేష్ గౌడ్ మరియు సబ్ ఇన్స్పెక్టర్ డి నాగరాజు చాకచక్యంగా నిందితులను అరెస్టు చేశారు అని వారిని ఏసిపి కాశిరెడ్డి అభినందించారు.

